తొలకరి పలకరింపు

ప్రజాశక్తి – ముదినేపల్లి

మండల కేంద్రమైన ముదినేపల్లిలో గురువారం సాయంత్రం బలమైన ఈదురు గాలులతో వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షంతో జనం ఉపశమనం పొందారు. చినుకు కోసం ఎదురుచూస్తున్న అన్నదాతల్లో ఈ వర్షం ఆనందం నింపింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురిసిన వర్షంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. గాలుల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తోపుడు బండ్లపై, రోడ్ల మార్జిన్లలో వ్యాపారాలు చేసే చిరువ్యాపారులు ఇబ్బంది పడ్డారు.

ముదినేపల్లిలో కురుస్తున్న వర్షం

మొన్న ఆపారు.. నేడు వదిలేశారు..!

కొల్లేరులో చెరువుల జాతర - కానరాని అటవీ శాఖాధికారులు - కోర్టు అనుమతులున్నాయని ముక్తాయింపు

ప్రజాశక్తి – మండవల్లి

కొల్లేరులో చెరువుల తవ్వకం జాతర మళ్లీ ఊపందుకుంది. మొన్నటి వరకూ చెరువుల తవ్వకాన్ని అడ్డుకున్న అటవీ అధికారులు మౌనం వహించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఐదో కాంటూరులో పట్టపగలే సుమారు 600 ఎకరాలలో చెరువు తవ్వకం యథేచ్ఛగా సాగుతుండటం గమనార్హం.

కొల్లేరు అభయారణ్యంలో మణుగూరు వద్ద నిబంధనలకు విరుద్ధంగా చెరువులు తవ్వకాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఒక ప్రముఖుడు పొక్లెయిన్లు ఏర్పాటు చేసుకుని రాత్రీ పగలు యథేచ్ఛగా చెరువుల తవ్వకం సాగిస్తుండటం అందరినీ విస్మయపరుస్తోంది. అటవీ శాఖాధికారులు దీనిపై స్పందించకపోవడం చర్చనీయాంశమైంది. ఇదే ప్రముఖుడు ఇదే ప్రాంతంలో గత నెలలో పెద్దసంఖ్యలో పొక్లెయిన్లను ఏర్పాటు చేసి చెరువుల తవ్వకం ప్రారంభించారు. ఈ సమాచారం అందుకున్న అటవీశాఖ సెక్షన్ అధికారి రామ్మోహన్‌సింగ్ అక్కడికి సిబ్బందితో చేరుకుని చెరువు తవ్వకాలను అడ్డుకున్నారు. హెచ్చరించి పొక్లెయిన్లను అక్కడి నుంచి పంపేశారు. ఆ ప్రాంతంలో చెరువుల తవ్వకం జరగకుండా గార్డులతో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. తాజాగా పరిస్థితి తారుమారైంది. అదే ప్రముఖుడు చెరువుల తవ్వకం ప్రారంభించినా అటవీశాఖాధికారులు పత్తా లేరు. తాగునీటి కోసం చెరువు తవ్వితే అడ్డుకునే అధికారులు ఆక్వా సాగు కోసం చెరువులు యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొల్లేరులో అక్రమంగా చేపట్టిన తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నారు. దీనిపై సెక్షన్ ఆఫీసర్ రామ్మోహన్‌సింగ్‌ను వివరణ కోరగా కోర్టు నుండి అనుమతులు తెచ్చుకుని చెరువుల తవ్వకాలు చేసుకుంటున్నారని తెలిపారు. దీనిపై తాము కోర్టులో తాము పిటీషన్ దాఖలు చేస్తున్నామని, తదుపరి కోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు చేపడతామని చెప్పారు.

పోలవరం పోరుకేక విజయవంతానికి ప్రచారం

ప్రజాశక్తి – కుక్కునూరు

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన పోలవరం పోరుకేక యాత్రను విజయవంతం చేయాలని గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలు, సంజయ్‌నగర్, రామసింగారం సెంటర్లలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు, నాయకులు వై.సాయికిరణ్, వి.లక్ష్మయ్య, కె.మోహన్‌రావు పాల్గొన్నారు.

కుక్కునూరులో ప్రచారం..

వేలేరుపాడు: పోలవరం పోరుకేక పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో వేలేరుపాడు, శివకాశీపురం, రుద్రమ్మకోట గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మ రమేష్, మడివి దుర్గారావు, కె.వెంకట్రావు, గుమ్మల నర్సయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన సిపిఎం మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తలారి ప్రకాష్ అన్నారు. గురువారం స్థానికంగా వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిపిఎం పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తలారి ప్రకాష్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి జీవనాడిగా పిలువబడ్డ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యపూరిత వైఖరి ఖండించారు. తక్షణమే నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిర్వాసితులకు ప్యాకేజీ కల్పించాలని, గ్రామాలు ఖాళీ చేయించే నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులందరికీ ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. 1986, 2022 నాటికి వరద ముంపు ఆధారంగా ముంపు గ్రామాల్లో సర్వే చేయాలని కోరారు. ప్రతి ఎకరా భూమికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని, పునరావాసం పూర్తయ్యే వరకు ముంపు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెంలో ఈ నెల 30న జరగనున్న బహిరంగ సభ, యాత్ర జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సముద్రాల సుందర్రావు, కలవపూడి సుందర్రావు, బోడ ఏసుపాదం, ఎస్‌కె.సుభానీ, జి.సూర్యకిరణ్, పట్టణ పౌర సమాఖ్య నేత వంగ గోవు, యాగంటి శేఖర్, సిరి, రాంబాబు, అడ్డగుల ప్రభాకర్‌రావు, ఎస్‌కె.మాబు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పట్టని మోడీ

సాగుతున్న పాదయాత్ర

కేంద్ర బిజెపి ప్రభుత్వానికి భజన చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పోరుకేక పాదయాత్రకు ఆదివాసీల బ్రహ్మరథం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి, కూనవరం విలేకరి

పోలవరం నిర్వాసితుల సమస్యలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిన బిజెపికి భజన చేస్తున్న రాష్ట్రంలోని బానిస పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన పోరుకేక పాదయాత్ర మూడో రోజు గురువారం సమరోత్సాహంతో సాగింది. మధ్యాహ్నం పాదయాత్ర భగవాన్‌పురం మెయిన్ రోడ్డు మీదుగా రాత్రికి కూటూరుకు చేరుకుంది. ముల్లూరు గ్రామ ప్రజలు తమ సమస్యలపై బృందానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భగవాన్‌పురం, ముల్లూరు, కూటూరు గ్రామాల్లో జరిగిన సభల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడ మునిగిపోదామా.. తిరుగుబాటు చేద్దామా? అని ప్రజలను ప్రశ్నించారు. ప్రభుత్వాలు అడవి నుండి, భూమి నుంచి వేరు చేద్దామని చూస్తున్నాయని, ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర జరుగుతున్న 15 రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే జులై 4న బృహత్తర కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. పోలవరం నిర్వాసితులు ఒంటరి వాళ్లు కాదని, రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు కూడగడతామని చెప్పారు. 45 కాంటూరులో ఉన్న గ్రామం పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాక ముందే ముంపునకు గురైందని, కాంటూరు లెక్కల్లో డొల్లతనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లోకి వస్తే ప్రజలు తరిమేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైఎస్ జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలు, గతంలో ఎకరాకు రూ.1.15 లక్షలు ఇచ్చిన భూములకు రూ.5 లక్షలు, 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని అన్ని పంచాయతీల్లో తీర్మానం చేసి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

పాదయాత్రకు బ్రహ్మరథం

సిపిఎం పోరుకేక పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భగవాన్‌పురం గ్రామంలో స్థానిక మహిళలు కుంకుమ దిద్ది హారతి పట్టారు. గ్రామానికి చెందిన పులి వెంకమ్మ మాట్లాడుతూ తమ గ్రామం ముంపునకు గురైనప్పుడు ఎవరూ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల సమయంలో తమ కుటుంబం పడిన ఇబ్బందులు వివరించారు. మళ్లీ వర్షాలు ప్రారంభం కావడంతో వరద భయం వెంటాడుతుందని తెలిపారు. తమ గ్రామంలో ఉపాధి హామీ పనులు సైతం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాదయాత్ర ముల్లూరు గ్రామానికి చేరుకుంది. అక్కడి ప్రజలు పూలమాలలతో స్వాగతం పలికారు. రాత్రి తొమ్మిదిగా పోరుకేక పాదయాత్ర కోసం వేచి చూడడం వారిలో సిపిఎంపై ఉన్న నమ్మకానికి దర్పణం పట్టింది. కేవలం 150 గడపలు ఉన్న గ్రామంలో యువత పోరుకేక నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ యువకుడు పొద్దేటి అశోక్ మాట్లాడుతూ వరద సమయంలో తమకు సిపిఎం మాత్రమే అండగా నిలిచిందన్నారు. జులై 4వ తేదీన విజయవాడలో జరిగే సభకు అందరం వెళ్తామని చెప్పారు. అనంతరం పాదయాత్ర కూటూరు గ్రామానికి చేరింది. అక్కడ నాయకులు బస చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, నాయకులు మేకల నాగేశ్వరరావు, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, కుంజా రాధ, అజయ్, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, కూనవరం వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్‌కుమార్, పెదార్కూర్ సర్పంచ్ మడకం నాగమణి, పెదార్కూర్ ఎంపిటిసి అమ్మాజీ, కూటూరు సర్పంచ్ బొగ్గ వెంకమ్మ పాల్గొన్నారు.



యాత్రలో జాతీయ నేత వి.వెంకట్

ఆయిల్‌పామ్ టన్నుకు రూ.20 వేలు ఇవ్వాలి

వారంలోపు కంపెనీలు రైతులకు చెల్లింపు చేయాలి

ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి – జీలుగుమిల్లి

ఆయిల్‌పామ్ టన్ను గెలలకు రూ.20 వేలు ధర ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాములవారిగూడెం, స్వర్ణవారి గూడెం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు పర్యటించి ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఆయిల్‌పామ్ గెలలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు నినదించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ గెలలకు గరిష్ట ధర రూ.23,365 నుండి రూ.13,058కి తగ్గించేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఆయిల్‌పామ్ తోటల కౌలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. ఎరువుల ధరలు కూడా దారుణంగా పెంచేశారని, రవాణా ఖర్చులు కూడా పెరిగిపోయాయని చెప్పారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చుల రీత్యా టన్ను ఆయిల్‌పామ్ గెలలకు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవభారత్ కంపెనీ యాజమాన్యం రైతులకు చెల్లింపులు 15 రోజుల తర్వాత చేస్తున్నారని, ఇది అన్యాయమని అన్నారు. పేమెంట్స్ వెంటనే ఇవ్వాలంటే టన్ను గెలలకు రూ.100 వసూలు చేస్తున్నారని చెప్పారు. రైతులు గెలలు తోలిన వారం రోజుల్లోపుగా సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి జానకీరామిరెడ్డి, సిరిబత్తుల సీతారామయ్య, ఉపాధ్యక్షులు బిక్కిన వీరసత్యం, తెల్లం దుర్గారావు, బిక్కిన వీర్రాజు, కొమరం వీరప్ప, ఎస్.రవి పాల్గొన్నారు.

జ్యూట్ కార్మికులకు పరిహారం చెల్లింపునకు ఒప్పందం

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

ఏలూరు జ్యూట్ మిల్లును చట్ట విరుద్ధంగా మూసివేసిన నేపథ్యంలో కార్మికులకు నష్టపరిహారాలు చెల్లించాలని యూనియన్లు పోరాడుతున్న నేపథ్యంలో కార్మికులకు పరిహారాలు చెల్లించే విధంగా మేనేజ్‌మెంట్‌కు-యూనియన్లకు మధ్య గురువారం జెసిఎల్ సమక్షంలో ఒప్పందం కుదిరిందని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు ప్రకటించారు. గురువారం ఐఎఫ్‌టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 118 సంవత్సరాల చరిత్ర గల ఏలూరు జ్యూట్ మిల్లుకు ఈ ఒప్పందంతో తెరపడిందని వారు ప్రకటించారు. కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్, గ్రాడ్యూటీతో పాటు అదనంగా రెండున్నర నెలల జీతం, ఏడాదికి మూడు వేల రూపాయల చొప్పున సర్వీసు పరిహారంగా చెల్లించేందుకు యాజమాన్యం- కార్మిక సంఘాల మధ్య ఒప్పందం కుదిరిందని వారు తెలిపారు. బదిలీ కార్మికులకు 50 శాతం, టిటి సిరీస్ కార్మికులకు 20 శాతం చెల్లించడానికి అంగీకరించినట్లు వారు వివరించారు. గ్రాడ్యుటీకి అర్హత లేని వారికి సంవత్సరానికి రూ.2500 చెల్లించేందుకు, 2022 జనవరి, ఫిబ్రవరి నెలలకు అర్హతను బట్టి ఎర్నడ్ లీవ్ చెల్లింపు, పిఎఫ్ నాన్ రికవరబుల్ లోన్లపై అపరాధ వడ్డీ రద్దుకు అంగీకరించారని, ఈ పరిహారాలన్నీ రెండు నెలల్లోపు చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించినందున, కోర్టు వివాదాలను ఉపసంహరించుకొనుటకు కార్మిక సంఘాలు అంగీకరించాయని తెలిపారు.

మొదటమొండిగా వ్యవహరించినా చివరికి ఒప్పందానికి ముందుకొచ్చిన మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. చివరి వరకూ పోరాటంలో నిలబడిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహకారం కూడా అందించిన తెలుగు దేశం పార్టీ ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ బడేటి చంటికి, ఉద్యమానికి అండగా ఉంటూ ఆర్థిక సహకారం అందించిన జనసేన ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి అప్పలనాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు కార్యకర్తలు బగాది రమణ, కొంపంగి కృష్ణ, ఎ.వరప్రసాద్, ఎ.సత్తిబాబు, ఎం.మాతయ్య, కె.శ్రీను, పికె.త్రినాథ్, నరసింహారావు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సమావేశం బహిష్కరణ

బుట్టాయగూడెం: అధికారులు ఆలస్యంగా వచ్చారని, అధికారులు అందరూ రాలేదని అసంతృప్తితో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు జగనన్న సురక్ష అవగాహనా సమావేశాన్ని బహిష్కరించిన ఘటన గురువారం బుట్టాయగూడెంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జగనన్న సురక్ష కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు రాకపోవడం, ఒక అధికారి ఆలస్యంగా రావడంపై అప్పుడే సమావేశానికి విచ్చేసిన ఎంపిటిసిలు, సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము సమావేశం బహిష్కరిస్తున్నామని అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై స్పందించిన ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ ఎస్-ఎస్.శాంతి ప్రజాప్రతినిధులతో మాట్లాడి బుజ్జగించే ప్రయత్నం చేశారు. అందరు అధికారులతో మరో రోజు సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి మొడియం రామతులసి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీ మునగడం ఏమిటీ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి – కుక్కునూరు

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీ వరద ముంపునకు గురవ్వడం ఏమిటని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం పోరుకేక పాదయాత్ర జయప్రదం కోసం కుక్కునూరు మండలంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దామరచర్ల, చీరవల్లి, దాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కివ్వాక పునరావాస కాలనీలో పాదయాత్ర విజయవంతానికి ప్రచారం చేస్తుండగా గతేడాది వచ్చిన గోదావరి వరదలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులై సంవత్సరం కాలంగా ఇక్కడే నివాసముంటున్నామని, తమకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయమూ అందలేదని తమ గోడు వెలిబుచ్చారు. నిర్వాసితుల కోసం ప్రభుత్వం నిర్మించిన కాలనీ సైతం గోదావరి వరదలకు మునిగిందని బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిర్వాసితుల పునరావాసం కోసం నిర్మించిన కాలనీ మునగడమేమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం, ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని ప్రభుత్వ తీరును విమర్శించారు. కివ్వాక పునరావాస కాలనీలో తలదాచుకుంటున్న వరద బాధితులకు ఇంటి నష్ట పరిహారం వెంటనే చెల్లించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మళ్లీ వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. నిర్వాసితుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర ఈ నెల 26న ఏలూరు జిల్లాలోకి ప్రవేశిస్తుందని, దీనఇన రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు పిల్లి రామకృష్ణ, యర్రంశెట్టి నాగేంద్రరావు, వలీ పాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఆందోళన

ప్రజాశక్తి – కలిదిండి

సర్దుబాటు ఛార్జీల పేరుతో గతంలో వాడిన విద్యుత్‌కు ఇప్పుడు అదనంగా ప్రజలపై భారం మోపడం అత్యంత దుర్మార్గమని సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళరావు అన్నారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నేతలు వీరవల్లి భాస్కరరావు, పెరుమాళ్ల సత్యనారాయణ, గోపీ, కుడిపూడి శ్రీను, దొంగ వెంకట సత్యనారాయణ, పరసా రాజేష్, చిన్నం శ్రీకాంత్, గంటా సోమయ్య, ఎస్ఎన్‌వి.సత్యనారాయణ, జోగి ఏసు, గద్దె అనిల్, ఎస్.మహాలక్ష్మీ, ఎస్‌పిఎస్.మహేష్, కురెళ్ల విశాల్ పాల్గొన్నారు.

'గోద్రేజ్'లో యువతకు మరిన్ని ఉద్యోగాలు

నూతన ప్లాంట్‌ను వర్చువల్ ద్వారా ప్రారంభించిన సిఎం జగన్

రోజుకు 400 టన్నుల సామర్థ్యంతో ఎడిబుల్ ఆయిల్ రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు

ప్రజాశక్తి – చింతలపూడి

మండలంలోని చింతంపల్లి గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా మరింతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్‌లో నూతన ప్లాంట్‌ను సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎంఎ మాట్లాడుతూ ప్లాంట్‌కు అనుమతులు లభించిన తొమ్మిది నెలల్లోనే యూనిట్ పూర్తిచేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రూ.వంద కోట్ల పెట్టుబడితో, రోజుకు 400 టన్నుల సామర్థ్యంతో ఎడిబుల్ ఆయిల్ రిఫైనింగ్ యూనిట్, 200 టన్నుల సామర్థ్యంతో సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ యూనిట్ ప్రారంభమైన నేపథ్యంలో ఈ సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం ఎంతో సంతోషంగా ఉందని అయన పేర్కొన్నారు. తొమ్మిది నెలల్లోనే ప్లాంట్‌కి అనుమతులు మంజూరుకు కృషి చేసిన అధికారులను సిఎం అభినందించారు. అనంతరం కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 120 మందికి, పరోక్షంగా ఎనిమిది వేల ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. దాదాపు 17 వేల మంది చుట్టుపక్కల గ్రామాల రైతులు, తెలంగాణ రాష్ట్ర రైతులు ఈ ప్లాంట్ ద్వారా తమ ముడి పామాయిల్‌ను రిఫైన్ చేయొచ్చన్నారు. అలాగే 200 టన్నుల సామర్థ్యంగల సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 60 మందికి పరోక్షంగా 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. పదేళ్లలో ఈ ప్లాంట్ల ద్వారా ప్రభుత్వానికి దాదాపు రూ.250 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.1425 కోట్లతో నాలుగు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు ప్రారంభించడం గొప్ప కార్యక్రమమన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో చేసుకున్న ఒప్పందం ప్రకారం గోద్రెజ్ సంస్థ రూ.వంద కోట్లతో రిఫైనింగ్ యూనిట్ ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం వల్ల కేవలం తొమ్మిది నెలల్లోనే ప్లాంట్‌ను ప్రారంభించారన్నారు. త్వరలోనే ప్లాంట్ ప్రొడక్షన్ కూడా మొదలుపెట్టాలని సంస్థ యాజమాన్యాన్ని అయన కోరారు. దేశంలోనే ఆయిల్‌పామ్ సాగు ఎక్కువగా ఉన్న చింతలపూడి నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులను సిఎం జగన్ 2019లో ప్రచారానికి వచ్చినప్పుడు ఆయనకు వివరించామన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తెలంగాణ, ఆంధ్రా రైతులకు ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చుడానికి రూ.82 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే రైతులకు సరిపడు ఆయిల్‌పామ్ మొక్కలను అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ జిఎం ఏసుదాస్, ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఒ మురళీకృష్ణ, ఎంపిపి రాంబాబు, జెడ్‌పిటిసి సభ్యులు నీరజ, చింతలపూడి ఎఎంసి ఛైర్మన్ జానకిరెడ్డి, సర్పంచిలు మల్లేశ్వరి, రామకృష్ణ, గోద్రెజ్ అగ్రోవేట్ జిఎం సాజుమాత్యు, డిజిఎంహెచ్ఆర్ ప్రవీణ్, డిజిఎం ఫైనాన్స్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ ఎలిజా, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు కాలువ వెంబడి ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ఉంగుటూరు: మండలంలో ఏలూరు కాలువకు ఇరువైపులా ఆక్రమణల తొలగింపునకు కలెక్టర్ ఆదేశాలతో అధికారులు తిరిగి దృష్టిసారించారు. 2022లో లోకాయుక్త లో విజయవాడకు చెందిన వ్యక్తి కేసు వేసిన దరిమిలా అక్రమణలపై అధికారులు దృష్టిసారించారు. గతంలో పోలీసు బందోబస్తు నడుమ ఆక్రమణలు తొలగించేందుకు సంబంధిత ప్రొసీడింగ్స్‌తో అధికారులు సిద్ధమయ్యారు. కానీ కార్యరూపం దాల్చలేదు. మళ్లీ ఆ ఆక్రమణలపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారని పంచాయతీ విస్తరణ అధికారి సంశుద్దిన్ తెలిపారు. బాదంపూడి, ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలు, కైకరం గ్రామాల్లో 474 ఆక్రమణలను అధికారులు గుర్తించారు. వారందరికీ శాఖాపరమైన నోటీసులు గతంలోనే పంపిణీ చేశారు. ఈ క్రమంలో వాటిపై రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు గురువారం మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. కాగా ఆక్రమణదారులు తమ జీవనాధారం పోకుండా చూడాలని కోరుతున్నారు.

అర్హులు ఓటు హక్కు కలిగి ఉండాలి

పోలవరం: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తహశీల్దారు బి.సుమతి అన్నారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దారు సుమతి అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయంలో పోలవరం మండలంలో ఉన్న 40 పోలింగ్ కేంద్రాల బూత్‌స్థాయి అధికారులతో సూపర్‌వైజర్లతో ఎన్నికల స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ఆర్‌జియుకెటిల్లో ప్రవేశాలకు 31,758 దరఖాస్తులు

ప్రజాశక్తి – నూజివీడు రూరల్

ఆర్‌జియుకెటి పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు మొత్తం 31,758 దరఖాస్తులు అందినట్లు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య గోపాలరాజు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుందని ఆయన తెలిపారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల ఎస్‌సి కాలనీలో డ్రెయినేజీ నిర్మాణ పనులను సర్పంచి కుంటం స్వర్ణలత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు నాణ్యంగా త్వరితగని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పెద్దిరెడ్డి రమ్య, కుసుమ నాగేశ్వరావు, ఉప సర్పంచి బొండాడ సావిత్రిసాక్షి, పంచాయతీ బోర్డు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు చెక్

చింతలపూడి: భూ వివాదాల పరిష్కారానికి జగనన్న భూ రీ సర్వే దోహదపడుతుందని ప్రగడవరం సర్పంచి భూపతి అన్నారు. గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు – భూ రక్ష పథకంలో భాగంగా భూముల రీ సర్వేను సర్పంచి ప్రారంభించారు. అలాగే మండలంలోని వెంకంపాలెం రెవెన్యూ సమీపంలో భూముల రీసర్వేను భూపతి ప్రారంభించారు. అనంతరం భూముల రీసర్వే వివరాలు, సర్వే కోసం వినియోగించే పరికరాలను, సర్వే ద్వారా వస్తున్న ఫలితాలను సర్పంచికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి ఆధునిక టెక్నాలజీ ద్వారా డ్రోన్‌లను వినియోగించి, అక్షాంశాలు –రేఖాంశాలతో సహా పారదర్శకంగా సర్వే నిర్వహించి హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తద్వారా దశాబ్దాల నాటి భూ వివాదాలు పరిష్కారం కావడంతో పాటు భవిష్యత్తులో కూడా ఎలాంటి వివాదాలూ ఏర్పడకుండా పాత భూ రికార్డులను ప్రక్షాళన చేస్తూ రీ సర్వే ద్వారా కొత్త భూ రికార్డులను నమోదు చేస్తామన్నారు.

వాలంటీరు పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఆరు వాలంటీరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్.పద్మావతిదేవి తెలిపారు. ఈ దరఖాస్తులను వచ్చేనెల రెండో తేదీలోగా అందజేయాలని, నాలుగో తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అంబరుపేట సచివాలయంలో రెండు, భీమడోలు-1లో ఒకటి, సూరప్పగూడెంలో ఒకటి, పొలసానిపల్లిలో రెండు వాలంటీరు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

డ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేయాలని వినతి

ప్రజాశక్తి - మండవల్లి

నిలిచిన డ్రెయినేజీ పనులను తక్షణం పూర్తిచేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు అధికారులను కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్‌కుమార్‌ను కలిసి గురువారం వినతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మండవల్లిలో గుత్తేదారుడు డ్రెయినేజీ నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా నిర్మించి, కొంతమేర అర్ధాంతరంగా వదిలి వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. మురుగునీరు పారుదలకు అవకాశం లేకపోవడంతో ఆ నీరు జాతీయ రహదారిపై చేరి వాహనారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. తాగునీటి పైపులు వేసేందుకు గోతులు తవ్వి వదిలేశారని, దీంతో ఆ గోతుల్లో పడి అనేకమంది గాయాల పాలవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని తెలిపారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



వినతిని అందిస్తున్న గ్రామస్తులు

జగనన్న లబ్ధిదారులకు స్థలాలు చూపండి

ప్రజాశక్తి - ముసునూరు

జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు స్థలాలు చూపించాలని కోరుతూ మండలంలోని సూరేపల్లి గ్రామస్తులు నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కు వినతపత్రం అందించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన జరుగుతుండగా, సూరేపల్లి గ్రామమాజీ సర్పంచి కొల్లి అనిల్‌కుమార్, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కొల్లి రామాంజనేయులు, ముల్లంగి సాంబశివరావు, ముల్లంగి రామారావు గ్రామస్తులతో కలిసి వినతిని అందించారు. గతంలో కొంతమందికి పట్టాలిచ్చి స్థలాలు చూపించారని, వారిలో 80 మందికి పట్టాలిచ్చారుగానీ, వారికి ఇళ్ల స్థలాలు చూపించలేదని, కావున మిగతావారికి కుడా స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఆదర్శ రాజేంద్రన్

సచివాలయంలో వాలంటీర్ల హాజరు తప్పనిసరి

ముసునూరు:గ్రామ వార్డు వాలంటీర్లు నిత్యం విధిగా సచివాలయంలో హాజరు వేసేలా తగిన చర్యలు తీసుకోవాలని నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ మండలాధికారులను ఆదేశించారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణీ, మండల ప్రత్యేకాధికారి, సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాలపై గ్రామ సచివాలయాల్లో ఏ రోజుకారోజు జరిగే కార్యక్రమంపై సచివాలయం నోటీస్‌లో బోర్డులో పెట్టాలని, విలేకర్లకు సమాచారం ఇవ్వాలని, టాంటాం వేయించాలని, ఆ గ్రామ సర్పంచి, ఎంపిటిసి, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో వ్యవహారించేటప్పుడు పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ మాదిరి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దాసరి సుధ, ఎంపిడిఒ జి.రాణీ, ఎస్ఐ ఎం.కుటుంబరావు పాల్గొన్నారు.

చేతబడి ఆనవాళ్ల కలకలం!

నూజివీడు రూరల్:మండలంలోని పటమట దిగవల్లిలో మూడు రోజులుగా చేతబడి ఆనవాళ్లు కలకలం రేపుతోంది. అటుగా వచ్చే వాహన చోదకులు, పాదచారులు, పశువుల కాపర్లు, స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దారాలతో అల్లిన కొబ్బరికాయలు, కోడిగుడ్లు, మేకులు, బొమ్మ, అన్నం ముద్దలు, సూదులు, ఏదో ఆకారంతోకి గీసిన ఒక బొమ్మ ఇలాంటి చేతబడికి సంబంధించిన క్రియలు కనబడ్డాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

నేడు 'భవిష్యత్తుకు గ్యారెంటీ' యాత్ర

నూజివీడు రూరల్:టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు 'భవిష్యత్తుకు గ్యారంటీ' చైతన్యయాత్ర నిర్వహించబడుతున్నట్లు ఆ పార్టీ నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తుక్కులూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రారంభమై భక్తులవారిగూడెం వరకూ ద్విచక్ర వాహనాల ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని ప్రజలను, పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆయన కోరారు.

నేరాలు - ఘోరాలు

నాటుసారా స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - చింతలపూడి

నాటు సారా స్థావరాలపై దాడిచేసి 30 లీటర్ల నాటుసారా, ద్విచక్ర వాహనం సీజ్ చేశామని చింతలపూడి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ సుంకర సాయిస్వరూప్ తెలిపారు. మండలంలోని దేశవరంలో చేపట్టిన దాడుల్లో కనిపెడ రవికుమార్‌ను అరెస్టు చేసి అతనికి సంబంధించిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అదే గ్రామానికి చెందిన ఎద్దు ప్రేమ్‌చంద్, మారుముడి ప్రేమ్‌కుమార్ నాటుసారా విక్రయిస్తుండగా అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ దుర్గా ప్రసాద్, బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిని కొట్టిన కొడుకుపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

కొబ్బరి మట్టతో తల్లిపై దాడి చేసి గాయపరచిన కుమారుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలేనికి చెందిన పడమట సుబ్బాయమ్మ, తన కుమారుడు ఆంజనేయులు అడిగినప్పుడల్లా పింఛను, డ్వాక్రా డబ్బులు ఇవ్వడంలేదని ఈ నెల 14వ తేదీన కొబ్బరి మట్టతో విచక్షణారహితంగా కొట్టాడు. ఈ ఘటనలో సుబ్బాయమ్మకు తీవ్రగాయాలు కావడంతో ఆమెను స్థానికులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

ప్రజాశక్తి నూజివీడు రూరల్

మండలంలోని సీతారామపురంలో మట్టి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ గురువారం మాట్లాడుతూ రూరల్ సిఐ అంకబాబు ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారంతో టిప్పర్లను సీజ్ చేశామన్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న ఎంతటి వారికైనా కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

విద్యా కానుక కిట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు 'విద్యాకానుక' పంపిణీ

ప్రజాశక్తి - ఉంగుటూరు

బొమ్మిడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2 విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ తాటిపాక వీర రాఘవులు, ప్రధానోపాధ్యాయులు డాకి జోగినాయుడు, వైసిపి నాయకులు మద్దాల త్రిమూర్తులు, మేడవరపు కిరణ్, అంగన్‌వాడీ కార్యకర్త అద్దంకి వరలక్ష్మి, ఉపాధ్యాయులు కాటి రామచంద్రరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్పాటు చేసిన ఫిల్టర్

బోరుకు హైడ్రాలిక్ శాండ్ ఫిల్టర్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం ఎన్‌టిఆర్ కాలనీలో తాగునీటి బోరు నుంచి ఇసుక వస్తోంది. దీంతో కాలనీ వాసులకు నీటి సమస్య రాకుండా ఉండేందుకు హైడ్రాలిక్ శాండ్ ఫిల్టర్ పరికరాలను గురువారం ఏర్పాటు చేశామని సర్పంచి దిడ్ల అలకనంద తెలిపారు. ఈ బోరుకు పలుమార్లు ఎయిర్ కంప్రెస్ చేసినా ఇసుక తగ్గడం లేదని, ఈ ఫిల్టర్లతో సమస్య తీరనుందన్నారు. పంచాయతీ కార్యదర్శి జె.నాగేశ్వరరావు, సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఈ నెల 24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ మంగాకుమారి గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపిపి దారబోయిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి సంబంధిత అధికారులు తమ శాఖల్లో సాధించిన ప్రగతి నివేదికతో సమావేశానికి హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

కుర్చీలు బహూకరించిన ప్రధానోపాధ్యాయులు

పాఠశాలకు కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - ముసునూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.పది వేల వ్యయంతో కుర్చీలను అదేపాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఎ.సునీలారెడ్డి గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వవిద్యార్థుల సహకారాలతో పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగుల నాగేశ్వరరావు, రత్నమాల, నాగమల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పోలవరం

మండల కేంద్రమైన పోలవరంలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది టిడిపిలో చేరారు. వీరందరికీ టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని సామాజిక తరగతులకు సముచిత స్థానం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ, కుంచె దొరబాబు, ఎస్.వెంకటేశ్వరరావు, గుబ్బా రాంబాబు, మంగిన కొండ, ఆకుల రాజా, బొమ్మ చిన్నకామరాజు, పాదం ప్రసాద్, కుంజం సుభాషిణి, పోతుల శ్రీను, మాగంటి రాము, యడ్ల వినోద్, వారా యేసు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్య బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

ప్రభుత్వ పాఠశాల విద్య బలోపేతానికి ఎంఇఒలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని నూజివీడు ఎంఎల్ఎ మేక వెంకటప్రతాప్ అప్పారావు సూచించారు. నూజివీడు ఎంఇఒ-2 సంగేపు జమలయ్య, పలువురు ఉపాధ్యాయులు ఎంఎల్ఎను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంఎల్ఎను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎంఇఒ-2 నిరంతరం పాఠశాలలను పర్యవేక్షిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో అందరికీ 'అమ్మ వందనం'

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

కుటుంబంలో చదువుకునే ప్రతిఒక్కరికీ అమ్మకు వందనం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ సీనియర్ నేత, ఎఎంసి మాజీ ఛైర్మన్ కాప శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రావిచర్ల గ్రామంలో ఆయన గురువారం మాట్లాడుతూ 2024లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాగానే ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున అందిస్తారని తెలిపారు. జగన్ ప్రభుత్వం మాదిరి ఏరు దాటాక తెప్ప తగలెయ్యడం టిడిపికి లేదన్నారు.

నవోదయకు హోలీ క్రాస్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కైకలూరు

స్థానిక హోలీ క్రాస్ స్కూలు విద్యార్థి వదర్లపాడుకు చెందిన పళ్లెం రూపస్ ఇమ్మానియేల్ 2023-24 జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని వైసిపి నాయకులు బొడ్డు నోబుల్, ఒబిసి రాష్ట్ర నాయకులు లావేటి వీర శివాజీ అభినందించారు.

హోం గార్డులకు యూనిఫారాలు అందజేత

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు ట్రిబుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకాంత్ సౌజన్యంతో నూజివీడు టౌన్, రూరల్, సర్కిల్ ఆఫీస్, డిఎస్‌పి ఆఫీస్ డ్రైవర్లుగా పనిచేస్తున్న హోంగార్డులు, ట్రాఫిక్ సిబ్బందికి నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ ద్వారా గురువారం యూనిఫారం క్లాత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం : సెట్‌వెల్ సిఇఒ

ప్రజాశక్తి - భీమడోలు



జాబ్ మేళాలో పాల్గొన్న సెట్‌వెల్ సిఇఒ మెహర్రాజ్

ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నిర్వహిస్తున్న మినీ, మెగా జాబ్ మేళాలను సద్వినియోగపరచుకోవాలని సెట్‌వెల్ సిఇఒ మెహర్రాజ్ కోరారు. భీమడోలు గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా యువజన సర్వీసుల శాఖ, నేషనల్ కెరీర్ సర్వీసెస్, జిల్లా ఉపాధి కల్పనా కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళాను గురువారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ కేంద్రంగా ఉన్న మోహన్ స్పిన్ టెక్స్, మ్యాక్స్ సెక్యూరిటీస్ కంపెనీలో 220 పోస్టుల భర్తీకి మహిళ, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరారు. దీనికి అదనంగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలోని వివిధ కేటగిరీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతూ మినీ జాబ్‌మేళా నిర్వహించారు. సుమారు 300 మంది నిరుద్యోగ యువతీయువకులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. దరఖాస్తుల పరిశీలన, అభ్యర్థులతో ముఖాముఖి కార్యక్రమాలను ఆయా కంపెనీల ప్రతినిధులతో పాటు సెట్‌వెల్ సిఇఒ, ఎన్‌సిఎ జిల్లా కో ఆర్డినేటర్ జి.ప్రవీణకృష్ణ, భీమడోలు ఎంపిడిఒ సిహెచ్.పద్మావతిదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లా యంత్రాంగం నెలకు నాలుగు వరకూ మినీ జాబ్ వేళాలను వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తుందన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గస్థాయిలో మెగా జాబ్‌మేళాను నియోజకవర్గానికి ఒకటి వంతున నిర్వహిస్తున్నామన్నారు. అర్హతల ప్రాతిపదికన ఒక్కొక్క మినీ జాబ్ మేళాలో సుమారు 20 మంది వివిధ పోస్టులకు ఎంపికవుతున్నారని తెలిపారు. వీరికి స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.మాన్‌సింగ్, వైసిపి ప్రముఖులు రామకుర్తి నాగేశ్వరరావు సహకరించారు. ఈ కార్యక్రమంలో సెట్‌వెల్ పర్యవేక్షకులు కెనడీ, భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్.ఠాగూర్ పాల్గొన్నారు.

నెలాఖరు వరకూ పశు బీమాకు గడువు

ప్రజాశక్తి - భీమడోలు

పాడి రైతులు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకందారులు వైఎస్ఆర్ పశుబీమా పథకం సేవలను వినియోగించుకోవాలని పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.నెహ్రూబాబు కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో భీమడోలు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ అధ్యక్షతన భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు మండలాలకు చెందిన పశువైద్యులు, అధికారులు, పశుసంవర్థక శాఖ సిబ్బందికి పశు బీమా పథకంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకూ కొనసాగిన ప్రగతిపై సమీక్షించారు. పశు బీమా నమోదు ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో పాడి రైతులను చైతన్యపరచి నూరు శాతం నమోదయ్యేలా కృషి చేయాలని వివిధ స్థాయిల అధికారులను సంయుక్త సంచాలకులు కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు, ఉపసంచాలకులు డాక్టర్ ఎ.రామచంద్రరావు, పశువుల శస్త్రచికిత్స వైద్య నిపుణులు రంగనాథ్, డాక్టర్ ఇకుర్తి సాయిరమేష్ పశు బీమా పథకం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ జిల్లాలో పశువుల బీమా నమోదు లక్ష్యం 16,800 కాగా ఇప్పటి వరకూ మూడు వేలు నమోదయ్యాయన్నారు. గతంలో పాడి రైతుల సంక్షేమం కోసం పశు నష్ట బీమా అమల్లో ఉండేదన్నారు. ప్రభుత్వం దానిని ఆధునీకరించి వైఎస్ఆర్ పశుబీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. దీనిలో మేలు జాతి పశువులు, ఎద్దులు, దున్నలకు రూ.30 వేలు, నాటు పశువులు, దున్నలు ఎద్దులకు రూ.15, వేలు వంతున బీమా మొత్తం చెల్లింపు ఉంటుందన్నారు. దీనికి గాను పశువుల వయసు రెండు సంవత్సరాలకు తక్కువ కాకుండా ఉండాలని తెలిపారు. ఆరు నెలలు దాటిన గొర్రెలు, మేకలు పందులకు బీమా వర్తిస్తుందని, నష్టపోయిన ఒక్కొక్క జీవికి పరిహారంగా రూ.ఆరు వేల వరకూ చెల్లింపులు ఉంటాయని తెలిపారు. మూడేళ్ల పాటు అమలులో ఉండే ప్రీమియం చెల్లింపులో ఎస్‌సి, ఎస్‌టిలకు 80 శాతం, ఇతరులకు 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఒకవేళ అంతకుమించి బీమా మొత్తానికి పొదుపు చేయదలచుకుంటే ప్రతీ పది వేల రూపాయల బీమా మొత్తానికి రూ.640 ప్రీమియం అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అనంతరం గోపాల మిత్రుల వారీగా బీమా పథకం ప్రగతిపై సంయుక్త సంచాలకులు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన పశు వైద్యులు, పశుసంవర్థక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకు ఖాతాతారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - మండవల్లి

ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలందించడంలో ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. మండవల్లి ఇండియన్ బ్యాంక్ బ్రాంచిని గురువారం సందర్శించి రికార్డులను తనిఖీ చేసి వినియోగదారులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల్లో 58 బ్రాంచీలున్నాయని రానున్న రోజుల్లో మరో నాలుగు కొత్త శాఖలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇండియన్ బ్యాంక్ విజయవాడ జోనల్ పరిధిలో 58 శాఖల్లో ఇప్పటివరకూ ఆర్థిక లావాదేవీలు పదివేల కోట్ల రూపాయలు దాటిందన్నారు. రైస్ మిల్లర్లు పరిశ్రమలకు అర్హతను బట్టి రూ.10 కోట్ల నుండి 40 కోట్లు రూపాయల వరకూ రుణాలను అందించడంతోపాటు ఆక్వాకల్చర్‌కూ పెద్దమొత్తంలో రుణాలందిస్తున్నామని తెలిపారు. గృహ నిర్మాణానికి విద్యార్థులు ఉన్నత చదువులకు కూడా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇండియన్ ఒయాసిస్ అప్లికేషన్ ద్వారా మొబైల్‌తో కూడా బ్యాంకింగ్ సేవలు పొందొచ్చని వివరించారు. అంతేకాకుండా ఇండియన్ బ్యాంక్ వినియోగదారులకు అవసరమైన ఆర్థికపరమైన అన్ని రకాల సేవలను బ్యాంకు సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి అందించేలా చర్యలు చేపట్టామన్నారు. పిఎం జెజెబివై, పిఎం ఎస్‌బిఐ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈనెల 28న వణుకూరులో పెద్దఎత్తున అవగాహన సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సభకు బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్.భాస్కర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పోలవరం

జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు కృషి చేయాలని ఎంపిడిఒ జి.శ్రీను సూచించారు. మండల కేంద్రమైన పోలవరంలో ఈ కార్యక్రమ విధివిధానాలపై సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారికి అవస రమైన సర్వీసులను నమోదు చేసుకుని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, సెక్రటరీ వై.కొండలరావు, ఎంఎల్ఒ శివాజీ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడి:జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు చేర్చాలని చింతలపూడి నగరపంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, గృహసారథులకు అవగాహన కార్యక్రమం గురువారం చింతలపూడి ఆర్‌బికెలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఈనెల 23న ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకుని ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి మండల ప్రత్యేక అధికారి రవికుమార్ అధ్యక్షతన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమ విధివిధానాలను అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా 21 సచివాలయాల పరిధిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మురళీకృష్ణ, మండల అధికారులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న వెంకట లక్ష్మణరావు

ఆగిరిపల్లి శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శ్మశానవాటిక అభివృద్ధి పనులను ఎంఎల్ఎ మేకా వెంకటప్రతాప్ అప్పారావు సహకారంతో శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పొన్నం వెంకటలక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఏళ్ల తరబడి నెలకొన్న సమస్య పరిష్కారానికి ఎంఎల్ఎ చొరవ తీసుకుని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం పట్ల స్థానికులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి చౌటపల్లి లక్ష్మీ విక్టర్‌బాబు, ఎంపిటిసిలు సాదం గోపినాథ్, షేక్ షంషు, సోషల్ మీడియా కన్వీనర్ వాకా సక్కేశ్వరరావు, వైసిపి నాయకులు ఎం.హరిబాబు, ఎన్.శ్రీమన్నారాయణ, నాగుల్ మీరా, టి,మురళీధర్, చిమట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని వెంకటాపురంలో ఇటీవల మూడు తాటాకిళ్లు అగ్ని ప్రమాదానికిగురై సర్వం కోల్పోయిన బాధితులకు బియ్యం, కిరాణా సరుకులు, దుస్తులు, వంట సామగ్రిని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గురువారం అందచేసింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గోదావరి సత్యన్నారాయణ, ఛైర్మన్ పేటేటి వివేకానంద, ట్రెజరర్ చెన్నంశెట్టి కృష్ణ, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పేరు మార్పు

ఏలూరు జిల్లా, ఏలూరు మెయిన్ బజార్, గడియారపు స్తంభం వద్ద, H.No. 7A-11-12/2 లో నివాసం ఉంటున్న నయీమా సుల్తానా అనే నయిమా సుల్తాన బేగ్, W/o. అసుదుల్లా బేగ్, స్త్రీ, వయస్సు 45 సం॥లు అను నేను ఈ పేపరు ప్రకటన ద్వారా యావత్ ప్రజానీకానికి తెలియజేయడమైనది ఏమనగా, పై రెండు పేర్లు నాకు సంబంధించినవి మరియు నా స్నేహితులు, నా బంధువులు, వగైరాలు పై రెండు పేర్లతో నన్ను పిలువటం జరుగుతుంది. నా ఆధార్ నెంబర్: 886110917640 మరియు పదవ తరగతి మార్కు జాబితా రి.జి. నెం. 0198905

నయిమా సుల్తాన బేగ్
సెల్: 90633 98222

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, శృంగవృక్షం గ్రామం, జవ్వాది వారి వీధి, డో.నెం. 10-14 గల మండపాక శ్రీనివాసు, తండ్రి: శ్రీరాములు అను నాయొక్క పాస్‌పోర్టు నెం. **G1927659** గల పాస్‌పోర్టు ది.11-06-2023వ తేదీన శృంగవృక్షం శివాలయం వీధి నుండి జవ్వాది వారి వీధికి ఇల్లు మారుతుండగా నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. కావున దొరికిన వారు ఈ క్రింఇ చిరునామాకు అందించగలరు.

మండపాక శ్రీనివాసు
తండ్రి: శ్రీరాములు, జవ్వాది వారి వీధి,
డో.నెం. 10-14, శృంగవృక్షం,
పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 78423 09321

నేడు విద్యుత్ లైన్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

పెదతాడేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 23న జగ్గన్నపేట, సింగరాజుపాలెం, నారాయణపురం, పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం, కుంచనపల్లి, నీలాద్రిపురం, సిలికా సిరామిక, హబ్ కాలనీ 33 కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరా ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డిఇ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. లైను మరమ్మతులు, చెట్లు కొమ్మల తొలగింపు తదితర నిర్వహణ కారణంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పత్రికా ప్రకటన

మా క్లయింట్ శ్రీ **ఈదర వెంకట రామారావు,** తండ్రి: ఈదర వెంకటరమణ ప్రసాద్, ఏలూరు వాస్తవ్యులు ఈదరవారి వీధి, రామచంద్రరావు పేట, ఏలూరు, ఏలూరు జిల్లా వారు ఇచ్చిన వివరణ మేరకు ఈ క్రింది ప్రకటన జారీ చేయడం అయినది.

పైన తెలిపిన నా క్లయింట్ ప్రైవేటు కంపెనీ యందు ఉద్యోగము చేసుకొనుచు జీవించుచున్నారు. నా క్లయింట్‌కు వారి పూర్వీకుల ద్వారా స్థాపితమైన వెంకట్రామ & కో అను సంస్థ నందు మాత్రమే భాగస్వామ్యం కలదు. ఈ సంస్థ తప్ప వేరే ఇతర సంస్థలతోనూ ఏవిధమైన వ్యాపార సంబంధము కానీ, ఏవిధమైన లావాదేవీలు గాని కలిగియుండలేదని తెలియచేయుచున్నాము. ఏ వ్యక్తులైన నా క్లయింట్ పేరిట ఏవిధమైన లావాదేవీలు జరిపిన సదరు లావాదేవీలకు సంబంధించి నా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదని ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియపరచటమైనది. ఏ వ్యక్తులైన నా క్లయింట్ పేరిత ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని నా క్లయింట్ పేరును ఉపయోగించుకుని ఏవిధమైన లావాదేవీలైన జరిపినచో సదరు వ్యక్తులపై అవసరమగు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

P.BHASKARA NARASIMHA MURTHY
Advocate, Eluru

నోటీసు

మహారాజశ్రీ తణుకు నాల్గవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
I.A.No. 577/2022
in S.R.A.S.No. 2261/2022

బిట్వీన్:

జయహింద్ స్కియాకీ లిమిటెడ్, పూణె, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టరు అండ్ అనదర్

...పిటీషనర్స్ /అప్పెలెంట్స్

అండ్

గోపీ పౌల్ట్రీ మెష్ కంపెనీ, ప్రొ: ద్వారంపూడి యోగ నాగి రెడ్డి, తండ్రి: నాగేంద్ర రెడ్డి, పల్లపు వీధి, పెనుమంట్ర గ్రామం, పశ్చిమ గాదావరి జిల్లా.

...రెస్పాండెంట్లు

ఇందుమూలముగా పైన తెలిపిన రెస్పాండెంటుకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంథమునందు పిటీషనర్సు /అప్పిలెంట్స్ ఓ.ఎస్.నెం.126/2014 నందు తణుకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారిచే జారీ చేయబడిన ది. 27-06-2022 డిక్రి అండ్ జడ్జిమెంట్ పై, పైన తెలిపిన కోర్టు నందు అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన 15 రోజుల ఆలస్యంను మన్నించమని కోరుచూ ఐ.ఎ.నెం. 577/2022 నందు మీకు నోటీసు ఆర్డరు చేయగా సదరు నోటీసు మీపై అమలుకు పలుమార్లు ప్రయత్నించిననూ మీకు అమలు కానందున ఈ నోటీసు పూర్వకముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ఐ.ఎ.నెం. 577/2022 తేదీ **14-07-2023న వాయిదా కలదు. సదరు వాయిదాకు మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న తెలుపగలరు.** లేని ఎడల మీ పరోక్షములో సదరు పిటీషను విచారించబడును.

వంగూరి కిషోర్
న్యాయవాది, తణుకు.
సెల్: 99890 27768

తణుకు,
20-6-23.

ప్రకటన

In The Court Of The IV Addl. District Judge :: W.G.Dist :: Tanuku
G.W.O.P.No. 42/2022

(In the matter of Minor Child to accord permission to his sell the Petition Schedule Property relating to 1) Sathuluri Venkata Sahil 2) Kum. Sathuluri Nirupama Aishwarya being minors represented by their Mother /Guardian Sathuluri Vijaya Lakshmi)

Between:
Petitioner: Sathuluri Vijaya Lakshmi
AND
Respondent: Nill

పై నెంబరు పిటీషను గ్రంథములో లేటు సాతులూరి నరిసింహని మరియు పిటీషనరు సాతులూరి విజయలక్ష్మి గారు సంతానము సాతులూరి వెంకట సుహిల్ మరియు సాతులూరి నిరుపమ ఐశ్వర్య గార్లకు చెందిన జాయింటు ఆస్థి అయిన ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని అమ్ముటకు కొరకు కోర్టు అనుమతి నిమిత్తం పై పిటీషను గ్రంథము దాఖలు చేసియున్నారు. ఇందుపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.04-07-2023 సం॥రం తేదీన గం॥ 10:30 ని॥లకు హాజరు అయ్యి వారి ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియపర్చు కొనవలసినదిగా తెలియజేయడమైనది.**

PETITION SCHEDULE

Item No.1:

A) West Godavari District, Tanuku SRO, Tanuku Sub Division, Tanuku Mandal, Tanuku Municipality area, Tanuku Vemavasram Village, Zirayoti Land, bearing R.S.No. 6/7A, nearer D.No. 17-140, new D.No. 17-14-8, Flat No. 5 (505) in Siri Plaza Apartments constructed by Siri Constructions an extent of 1234 Sq. Feet with common area Two Bed Room Flat within the following boundaries:
East: Corridor. ***West:*** Corridor. ***South:*** Corridor. ***North:*** Open to Sky.

Within the boundaries in an extent of 1234 Sq. Feet Two Bed Room flat within the above boundaries with Car parking and Electricity service connection 036138 along with scooter parking with undivided joint right of site to an extent of 51.8 Sq. Yards with all easementary rights therein.

B) The above flat situated in apartments constructed under A.P. Regulation and Penalization unapproved land illegal rules 2007 after getting regularization from Tanuku Municipality under LRS No. 71/2008 G1 dated 08-04-2020 an extent of 2072 Sq. Yards site within the following boundaries:
East: Site in R.S.No. 6/4 and 5 119'-08''.
West: Municipal Road 117'-08''.
South: Site in R.S.No. 6/7A 154'-00''.
North: Site in R.S.No. 6/1 160'-04''.

ITEM NO.2: 1/6th Undivided share of the minor in the above mentioned flat of 1234 Sq.feet and the Joint right of site to an extent of 51-8 Sq. Yards which comes to 205.66 Sq. feet with all easementary rights therein.

Tanuku,
22-06-2023.

N.V.S.S.P.RAMA MOHAN
N.V.S.RAMANUJUM
Advocates, Tanuku.
Cell: 99088 22433, 98483 69653